క్లుప్తంగా

బీజేపీ ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

గోదావరిఖని: బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న లాబర్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక అడ్డగుంటపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారిని కలుస్తూ కేంద్రం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మేలో జరిగే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. నాయకురాలు మాతంగి రేణుక, నాయకులు మామిడి రాజేశ్, మామిడి సంపత్, అడ్డురి రాజేశ్, కుమ్మరి మల్లేశ్, చల్ల వేణురెడ్డి, పంగ రవి, కాసిపేట సంతోష్, సదానందం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇదులాపూర్‌లో ప్రభుత్వ వైద్యులు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో జ్వరాల తీవ్రత పెరిగిన దృష్ట్యా పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనేక మంది జ్వరాలతో కాళ్లు, చేతులు, నరాల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ వైరల్ ఇన్ఫెక్షన్‌తో గ్రామంలో జ్వరాల తీవ్రత అధికంగా ఉందన్నారు. మెడిల్ ఆఫీసర్లు భావన, ఎంపీవో గోవర్ధన్, హెచ్ఈవో లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న గౌడ కులస్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలలో ఉన్న ఎల్లమ్మ ఆలయంలో గీత కార్మిక కుటుంబ సభ్యులు, గౌడ సంఘం నాయకుల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలను బైండ్ల పూజారులు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం అమ్మవారికి అందజేసిన ఒడిబియ్యాన్ని వండి భోజనాలు చేశారు.

వరికొయ్యలను భూమిలో కలియదున్నాలి



టెలి కాన్ఫరెన్స్‌లో డీఏవో ఆదిరెడ్డి

కమాన్‌పూర్: వరిపొలం కోసిన అనంతరం రైతులు వరికొయ్యలను భూమిలో కాల్చకుండా భూమిలో కలియదున్నాలని శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. రైతునేస్తం టెలి కాన్ఫరెన్స్‌లో భాగంగా మంగళవారం గుండారం రైతువేదికలో శాస్త్రవేత్తలు రైతులకు సాగు విధానాలపై వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి, జిల్లా సంచాలకులు కాంతారావు, ఏవోలు బండి ప్రమోద్‌కుమార్, భూక్య మోహన్, చిందం శ్రీకాంత్, ఏఈవోలు పాల్గొన్నారు.

టీచర్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రామగుండం: విద్యారంగ సమస్యలపై అవిశ్రాంత పోరాట యోధుడు రాచపల్లి రామచంద్రం అని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాజిరెడ్డి అన్నారు. అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి ఎంపీపీఎస్‌లో టీచర్‌గా పనిచేస్తున్న రాచపల్లి రాంచంద్రం 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయుల బృందం అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను సన్మానించింది. మల్ల య్య అధ్యక్షత వహించగా మండల విద్యాధికారి రాజయ్య, బయ్యపు సుదర్శన్‌రెడ్డి, కిరణ్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి భక్తులు తరలిరావాలి

ఓదెల: శ్రీరామనవమి సందర్భంగా బుధవారం ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో నిర్వహించే సీతారాముల కల్యాణానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆలయ చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, వైస్‌చైర్మన్ బత్తుల రమేశ్‌బాబు కోరారు. కల్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

తేమశాతం రాక.. గన్నీ సంచులు లేక





బసంత్‌నగర్ విమానాశ్రయ ప్రతిపాదిత స్థలంలో ధాన్యం నిల్వలు

- కేంద్రాల్లో ప్రారంభం కాని ధాన్యం కొనుగోళ్లు
- పేరుకుపోతున్న నిల్వలు
- మబ్బులతో అన్నదాతల్లో గుబులు
- మిల్లులకు తరలిస్తున్న కొందరు రైతులు
- నిబంధనలు సడలించాలని విన్నపం

పాలకుర్తి: మండలవ్యాప్తంగా యాసంగి సీజన్ వరికోతలు ప్రారంభమయ్యాయి. పదిరోజులుగా మండలంలోని కొత్తపల్లి, పాలకుర్తి, బసంత్‌నగర్, కన్నాల, రామారావుపల్లి, కుక్కలగూడుర్, వేంనూర్, పుట్నూర్ గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కోతలు పూర్తిచేసిన రైతులు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. కానీ తేమశాతం రాక, గన్నీ సంచులు లేక కొనుగోళ్లు ఇంకా ప్రారంభించలేదు. రాష్ట్రవ్యాప్తంగా కొన్నిప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలతో, ఆకాశంలో ఉన్న మబ్బులతో అన్నదాతల్లో గుబులు మొదలైంది.

ప్రారంభం కాని కొనుగోళ్లు..

మండలవ్యాప్తంగా మొత్తం 19 గ్రామపంచాయతీలకు కన్నాల సహకార సంఘం ఆధ్వర్యంలో 11 గ్రామాల్లో, మేడిపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఐదు గ్రామాల్లో, ఐకేపీ ఆధ్వర్యంలో మూడు గ్రామాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలను ప్రారంభించి దాదాపు 10రోజులైనా ఒకటి, రెండు కేంద్రాల్లో మినహా ఇంకా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించలేదు. కొన్ని కేంద్రాల్లో ధాన్యంలో తేమశాతం కొనుగోలుకు అనుకూలంగా లేని కారణంగా కొనుగోళ్లు ప్రారంభించకపోగా, మరికొన్ని కేంద్రాల్లో ఇంకా గన్నీ సంచులు లేకపోవడంతో కొనుగోళ్లు ప్రారంభించలేదు. దీంతో రైతులు రోజుల తరబడి కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు.

మిల్లులకు ధాన్యం..

మార్కెట్ నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమశాతం 18లోపు ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా కురుస్తున్న వర్షాల దాటికి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఎండలు తగ్గి ధాన్యంలో తేమశాతం తగ్గడం లేదు. దీంతో కొంతమంది రైతులు సమీపంలోని రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న మిల్లర్లు క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1850 వరకు చెల్లిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు రూ.2203 ఉంది. ఈ లెక్కన రైతులు క్వింటాల్‌కు రూ.500 వరకు నష్టపోతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి నిబంధనలు కొంతమేర సడలించి కొనుగోళ్లు జరపాలని రైతులు కోరుతున్నారు.

పేరుకుపోతున్న ధాన్యం నిల్వలు..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూర్పార పట్టాలనే నిబంధన ఉండటంతో రైతులు అందుకు విముఖత చూపుతున్నారు. గతేడాది వరకు మిల్లర్లు తాలు, తేమపేరిట భారీగా కోతలు విధించడంతో కోతలు లేకుండా కొనుగోలు చేసేందుకు వీలుగా ధాన్యాన్ని తూర్పార పట్టించాలని అధికారులు ఆయా కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని రైతులకు ఎంత విన్నవించినా ధాన్యాన్ని తూర్పార పట్టేందుకు ముందుకు రావడం లేదని నిర్వాహకులు పేర్కొంటున్నారు. దీంతో కేంద్రాల నిర్వహణ బాధ్యత వారికి కష్టంగా మారింది. మండలవ్యాప్తంగా దాదాపు 100 లారీల ధాన్యం నిల్వలు పేరుకుపోయాలని నిర్వాహకులు తెలిపారు.

నిబంధనలు సడలించాలి



నాలుగెకరాల పొలంకోత పూర్తయి వారమైంది. నీటిలభ్యత సక్రమంగా లేని కారణంగా పంట దిగుబడి సగానికి తగ్గింది. నాలుగు ట్రిప్పుల వడ్లు మాత్రమే వచ్చినయ్. బసంత్‌నగర్ కేంద్రంలో పోసిన. వడ్లను తూర్పారా పట్టమంటున్నారు. ఒకవైపు మబ్బులు కమ్ముకొస్తున్నాయి. నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి. – తిరుపతి, కొత్తపల్లి

11 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు

మండలవ్యాప్తంగా కన్నాల సహకార సంఘం ఆధ్వర్యంలో 11గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. అయితే మార్కెట్ నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమశాతం 18లోపు ఉండాలి. దీనికి తోడు వడ్లను తూర్పార పట్టాలని అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి. అయితే కేంద్రాల్లో రైతులు మాత్రం తూర్పార పట్టేందుకు నిరాకరిస్తున్నారు. దీంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతోంది. – సదయ్య, సీఈవో, కన్నాల సింగిల్‌విండో

కమీషన్ల కక్కుర్తితోనే రోడ్డు ధ్వంసం

మంథని: ఏడాది క్రితం వేసిన మంథని–పెద్దపల్లి రహదారిలో నాణ్యత లేకుండా కమీషన్లకు కక్కుర్తి పడడంతోనే ధ్వంసమైందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీశ్ ఆరోపించారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమాదేవి, వైస్ చైర్మన్ సీపతి బానయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇసుక మాఫియా అంతా బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని విమర్శించారు. నాణ్యత లేని రోడ్లు వేయడంతో లారీల కింద ఎందరో అమాయకులు బలయ్యారని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నారు. మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై జెడ్పీచైర్మన్ పుట్ట మధు వ్యాఖ్యలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మండల యూత్ కాం



మాట్లాడుతున్న ఇనుముల సతీశ్

గ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎంపీపీ కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఖండించారు. కౌన్సిలర్లు వీకే.రవి, కుర్ర లింగయ్య, నాయకులు గుండా పాపారావు, వేముల సమ్మయ్య, కొట్టె రమేశ్, వొడ్నాల శ్రీనివాస్, బూడిద శంకర్, పోలు శివ ఉన్నారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ అవకాశాలు

పెద్దపల్లిరూరల్: విద్యార్థులు ప్రతిభ, నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకుంటారని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ వార్షికోత్సవాన్ని మంగళవారం కాలేజీలో నిర్వహించారు. కాలేజీలో కంప్యూటర్ లైబ్రరీ, ప్రయోగశాలలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, జిజ్ఞాస, యువతరంగం లాంటి కార్యక్రమాలు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అందుబాటులో ఉన్నాయ



విజేతలకు బహుమతి ప్రదానం

న్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధ్యాపకులు నితిన్, సంజీవ్, రవీందర్‌రావు, రామకృష్ణ, అర్జున్, అంజయ్య, సునిత, కిరణ్మయి, మాధురి, రజిత, భాను విజయానంద్, తిరుపతి, రమేశ్, సతీశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఇసుక రీచ్‌లను రద్దు చేసేదాకా నిరసనలు ఆగవు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి మానేరు వాగులో ఇసుక రీచ్‌లను రద్దు చేసేదాకా నిరసనలు ఆగవని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఇసుకను తరలించవద్దని గ్రామస్తులు చేస్తున్న రిలే నిరసన దీక్ష మంగళవారం 11వ రోజుకు చేరుకుంది. వారు మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ కోసం తాగునీటి, సాగు నీటి కోసం తక్షణమే ఇసుక రీచ్‌లను రద్దు చేయాల డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, గ్రామస్తులు రాజారాం, ఇర్ల సంతోష్, సంతు ఉన్నారు.

రామాలయానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేట రామాలయానికి భక్తుల సౌకర్యం కోసం గ్రామానికి చెందిన వైద్య దంపతులు పచ్చిక ప్రశాంతి–శ్రీకాంత్‌రెడ్డి రూ.లక్ష విలువైన బోరుబావి, మోటారు, నీళ్ల ట్యాంకు విరాళంగా అందించారు. జమ్మికుంటలో ఆసుపత్రి నిర్వహించే ఈ వైద్య దంపతులు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వైద్య దంపతులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచులు రామిడి సుజాత తిరుపతిరెడ్డి, పుప్పాల నాగార్జున్‌రావు, ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి, నాయకులు పోచాల సదానందం, లాలయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిషేధిత పురుగు మందులు వినియోగించొద్దు

కాల్వశ్రీరాంపూర్: సస్యరక్షణ చర్యలు, పురుగు మందుల వినియోగంపై మంగళవారం జాఫర్‌ఖాన్‌పేటలో రైతులకు అవగాహన కల్పించారు. భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకంలో భాగంగా గ్రామంలో క్షేత్ర పరిశీలకులు మహేందర్ నేతృత్వంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రోడ్లు ధ్వంసం

కమాన్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఓవర్ లోడ్ ఇసుకతో లారీలు వెళ్తుంటే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చెప్పిన మాటల్లో నిజం లేదని, వంద టన్నులతో ఇసుక తరలిస్తున్న లారీను చూపిస్తే కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేస్తానని వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ శేవ్వ శంకరయ్య, గాండ్ల మోహన్, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, రంగు సత్యనారాయణ, రమేశ్, గడ్డం శ్రీనివాస్, శేఖర్, యాదగిరి, శంకర్, స్వామి, రాజన్న పాల్గొన్నారు.

ఆయన కళ్లు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్‌కు చెందిన టిఫిన్ సెంటర్ యజమాని మేర్గు వీరయ్య(63) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి సోదరుడు గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మేరుగు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు.

గ్యాస్ సిలిండర్ల వినియోగంపై అవగాహన

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శంకర్‌గంజ్ ప్రాంతంలో గల ఓ అపార్ట్‌మెంట్‌లో నివసించే వారికి మంగళవారం అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, అజ్జు ఉన్నారు.

మంచినీటి పైపులైన్‌కు మరమ్మతు

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో పగిలిపోయిన మంచినీటి పైపులైన్ నిర్మాణానికి మరమ్మతు చేసినట్లు ఎంపీవో భాస్కర్ మంగళవారం పేర్కొన్నారు. మూడురోజుల క్రితం పగిలిపోయిన మంచినీటి పైపును ఎంపీవో ఆధ్వర్యంలో సిబ్బంది బాగుచేశారు. దీంతో గ్రామస్తులకు మంచినీటి సరఫరా నిత్యం జరుగుతోందని ఎంపీవో తెలిపారు. కార్యదర్శి మహేందర్‌రెడ్డి తెలిపారు.

సింగరేణిలో పనివేళలు మార్చాలి



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

గోదావరిఖని: పెరిగిన ఎండ తీవ్రత దృష్ట్యా సింగరేణి ఓసీపీల్లో పనివేళలు మార్చాలని టీబీజీకేఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం 24న గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి సుమారు 500మంది ప్రతినిధులు, 11 డివిజన్ల నాయకత్వం హాజరవుతారన్నారు. సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, శేషగిరి, పోలాడి శ్రీనివాసరావు, అంజయ్య, సురేందర్, మల్లేశ్, తిరుపతి, రాజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, డి.శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, అభిషేక్, మహిపతి, అశోక్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

గోదావరిఖని: సింగరేణిలో రాజకీయ జోక్యం తగదని హెచ్ఎంఎస్ నేత తోట వేణు ఆరోపించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతంలో నగర సుందరీకరణ పేరుతో కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సింగరేణి రోడ్డు వెడల్పు కోసం క్వార్టర్లను తొలగిస్తున్నామని నోటీసుల్లో పేర్కొని, రోడ్డుకు ఇరువైపులా కాకుండా ఒకేవైపు క్వార్టర్లు తొలగిస్తూ కుట్రపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు ఆధారాలతో సహా హైకోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. బాధితులకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. బాధితులు కాంపెల్లి రామస్వామి, సమ్మయ్య, రమేశ్, వేముల అశోక్, రాంబాబు, జడల శంకర్, పెద్దవేణి శ్రీనివాస్, నవీన్ ఉన్నారు.

24న మండల సర్వసభ్య సమావేశం

ఓదెల: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుపతి తెలిపారు. ఎంపీపీ కునారపు రేణుకదేవి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో ఆదేశించారు.

పార్లమెంట్ ఎన్నికలపై వినూత్న అవగాహన



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న అధికారులు

కాల్వశ్రీరాంపూర్: 2024 పార్లమెంట్ ఎన్నికలపై ఆహ్వాన పత్రిక తయారు చేశారు కూరపాటి సత్యప్రకాశ్ అనే ప్రభుత్వ టీచర్. సుముహూర్తం మే 13 ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 వరకు, వేదిక స్థానిక నివాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతు. ఓటరు మహాశయులకు విన్నపం. ఈ ఎన్నికల్లో ఎటువంటి కానుకలు ఇవ్వొద్దు–తీసుకోవద్దు అంటూ ఆహ్వాన పత్రికలో ప్రధానంగా వివరించారు. మంగళవారం తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహనా చారి చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. సత్యప్రకాశ్ కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్‌లో ప్రభుత్వ టీచర్‌గా చేస్తున్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో గంగయ్య

సుల్తానాబాద్: ఓటుహక్కు కలిగిన వారందరూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య కోరారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. శ్రీరాంపూర్ క్రాస్‌రోడ్ నుంచి బస్టాండ్ వరకు మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వద్దకు వచ్చి మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, ఎంపీవో ఫయాజ్ అలీ, ఆర్ఐలు శ్రీవాణి, స్వాతి, బాబా, సుకుమార్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో మంగళవారం ఓటుహక్కు వినియోగంపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, జిల్లా పరిశ్రమల అధికారి మధుసూదన్ పాల్గొని ఓటుహక్కు ప్రాముఖ్యం గురించి వివరించారు. అనంతరం దయానర్సింగ్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం పాటల ద్వారా వివరించారు. పాలకుర్తి తహసీల్దార్ జ్యోతి, ఆర్ఐ.భానుకుమార్, కేశోరాం కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ గోవిందరావు, ఐసీడీఎస్ సీడీపీవో స్వరూపరాణి, మండల సూపర్‌వైజర్ విజయ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో మంగళవారం ఓటుహక్కు, ఓటరు చైతన్యంపై తహసీల్దార్ జాహెద్ పాషా ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, డీటీ ధీరజ్, ఆర్ఐ ఉదయశ్రీ, లాండ్ సర్వేయర్ గణేశ్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ..

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌లో ఓటుహక్కు వినియోగంపై జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దారు బషీరొద్దీన్, ఎంపీవో కిరణ్, హెచ్ఎం రమేశ్, ఆర్ఐ సదయ్య, కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

పంటపొలాల్లోకి చెరువు నీరు



కోతకు వచ్చిన వరిపొలంలోకి చేరిన నీరు

గోదావరిఖని: కొందరి చర్యల మూలంగా చేతికొచ్చిన పంట కోయడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన ఊరచెరువు నీటిని సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తూము గేట్‌లేపి వదిలారు. దీంతో చేతికొచ్చిన పంట కోయలేని పరిస్థితి. రెండురోజుల్లో పంట కోద్దామని నిర్ణయించుకున్న తరుణంలో ఈ ఘటన జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సుమారు 150ఎకరాల మేర పంటపొలాల్లో నీరు చేరడంతో మరో 15రోజుల వరకు కోయడానికి వీలులేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకతాయిలు ఈ పనిచేశారా? లేక కావాలనే నీటిని వదిలారా అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కోతకు వచ్చిన పంట పొలాల్లోకి నీళ్లు వదిలిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కల్యాణానికి ముస్తాబైన ఓదెల మల్లన్న ఆలయం



ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం

ఓదెల: జిల్లాలోని ప్రముఖ దేవస్థానం ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం సీతారామ కల్యాణోత్సవానికి ముస్తాబైంది. బుధవారం మల్లికార్జునస్వామి దేవస్థానంలో జరిగే శ్రీరామనవమి సందర్భంగా కల్యాణం తిలకించడానికి దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారు. బుధవారం ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, నిత్యారాధన, మంగళహసనం కార్యక్రమాలు జరుగుతాయి. ప్రత్యేక పూజారులు ఆరుట్ల శ్రీనివాసస్వామి, ఆరుట్ల నర్సింహచారి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరగనుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఎస్సారెస్పీ కాలువకు గండి



క్వారీ గుంతలోకి వెళ్తున్న కెనాల్ నీరు

సుల్తానాబాద్‌రూరల్: ఎస్సారెస్పీ కాలువకు గండి కొట్టి నీటిని మళ్లించడంతో కాలువ కింది రైతులు సాగుకు నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామ శివారు రైతుల భూములకు సాగునీటి కోసం డి–86 కాలువ ద్వారా ఉపకాలువ(27ఆర్)కు వారబందీగా ఎస్సారెస్పీ నీరు వస్తోంది. దీంతో ఆయకట్టు రైతులు పొలాలు సాగు చేసుకుంటున్నారు. వారం విడిచి వారం ఎస్సారెస్పీ నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆది, సోమవారాల్లో నీటిని విడుదల చేయగా డి–86 ద్వారా వచ్చే ఉపకాలువకు కొందరు గండి కొట్టి క్వారీకి సంబంధించిన గుంతలో నీటిని నింపడంతో ఆ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరందడం లేదు. దీంతో వారి పొలాలు ఎండిపోతున్నాయిని రైతులు దీకొండ తిరుపతి, పంబాల శ్రీను, రాజు, మల్లయ్య, గంగయ్య, కొమురయ్య, వంశీ, తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణంలో ప్రమాణాలు పాటించడం లేదు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్

రామగుండం: ఎన్టీపీసీ సీఎస్సార్ డీసీ నిధులతో కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని జీరో పాయింట్ నుంచి మల్యాలపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణంలో ప్రమాణాలు పాటించడం లేదంటూ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించారు. రహదారి 3.75 మీటర్ల వెడల్పుతో రెండు కిలోమీటర్లు వేయాల్సి ఉండగా మూడు మీటర్ల వెడల్పుతో నిర్మించే తారురోడ్డులో ఎన్టీపీసీ అధికారులు తెలిపిన విధంగా నాణ్యత ప్రమాణాలు సైతం పాటించడం లేదని కార్పొరేటర్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ అధికారులు పేర్కొన్న విధంగా తారురోడ్డు నిర్మించాలని, లేదంటే ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

మదర్ థెరిసా కాలేజీలో ముందస్తు శ్రీరామనవమి



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం ముందస్తు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్‌వోడీ రమేశ్, బూర్ల శ్రీనివాస్, వంశీ, పద్మ పాల్గొన్నారు. ఏవో పవన్, సవిత, రేణుక, షబానాబేగం, హిమబిందు, స్వాతి, తిరుమల, భువన పాల్గొన్నారు.